
మాట్లాడుతున్న అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శాంతి

క్రమశిక్షణతో చదువుకున్నప్పుడే ఉజ్వల భవిష్యత్

ముషీరాబాద్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకున్నప్పుడే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శాంతి పేర్కొన్నారు. ఆదివారం బోలక్‌పూర్‌లోని ప్రభుత్వ బాలికల వసతిగృహంలో విద్యార్థినుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శాంతి మాట్లాడుతూ.. విద్యార్థుల చదువు, ఆరోగ్య సంరక్షణతో పాటు సౌకర్యాలకల్పనలో ఇబ్బందులూ లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సుఖన్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ముషీరాబాద్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎడ్ల హరిబాబు యాదవ్ అన్నారు. ఆదివారం ముషీరాబాద్ డివిజన్‌లోని పఠాన్‌బస్తీలో బీఆర్ఎస్ మైనార్టీ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్‌పర్వేజ్ ఆధ్వర్యంలో ప్రోకేర్ సహకారంతో ఉచితంగా మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎడ్ల హరిబాబుయాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు వాసీమ్, ముజీబ్, తస్నీమ్, వీర్ ఖాజాపాషా, ముషీరాబాద్ డీఐ ఎండీ నదీమ్, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ అక్తర్, ఫైజాన్, ఉస్మాయిల్, హాజీమ్ తదితరులు పాల్గొన్నారు.


వీఎస్టీ చౌరస్తాలో నిలిచిన వర్షపునీరు

ముషీరాబాద్‌లో భారీ వర్షం

ముషీరాబాద్‌లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం పడింది. రోడ్లపై వర్షం నీరు నిలిచిపోవడం వల్ల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చిరు వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. - (ముషీరాబాద్, ఆంధ్రజ్యోతి)





అంబర్‌పేట క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జీహెచ్ఎంసీ అంబర్‌పేట గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో 2024 చాంపియన్‌షిప్ హెచ్‌సీఏ జట్టుకు క్రికెట్ కిట్లను మాజీ ఎంపీ వి.హనుమంతరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడానికి అంబర్‌పేట క్రికెట్ క్లబ్ ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాస సద్గురు, ప్రతినిధులు శంభుల శ్రీకాంత్ గౌడ్, వై.శంకర్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, క్రీడాకారులు పాల్గొన్నారు. - గోల్నాక

ఏపీపీ పరీక్షల కోసం ఉచిత శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం అశోక్‌కుమార్‌గౌడ్

రాంనగర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగబోయే అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరీక్షల కోసం తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఇస్తున్న ఉచిత ఆన్‌లైన్ శిక్షణను ఉమ్మడి తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు చెందిన యువ న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ లీగల్ సెల్ ఛైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం విద్యానగర్‌లోని ఓయూ క్రాస్‌రోడ్స్‌లోని సురభి గ్రాండ్‌లో టీపీసీసీ లీగల్‌సెల్, అంబేడ్కర్ జ్యూడిషియల్ సంయుక్త ఆధ్వర్యంలో యువ న్యాయవాదులకు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఏపీపీ) పరీక్షపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశోక్‌కుమార్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్‌సెల్ వైస్‌ఛైర్మన్ మేకల కమలాకర్, యువ న్యాయవాదులు, కాంగ్రెస్ లీగల్‌సెల్ నాయకులు పాల్గొన్నారు.

చేనేత రంగంపై కేంద్రం జీరో జీఎస్టీని ప్రకటించాలి

చిక్కడపల్లి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): చేనేతరంగంపై కేంద్రప్రభుత్వం జీరో జీఎస్టీని ప్రకటించాలని చేనేతవర్గాల చైతన్యవేదిక జాతీయ అధ్యక్షుడు డా.చిక్కా దేవదాసు డిమాండ్‌చేశారు. ఆదివారం మధ్యాహ్నం చిక్కడపల్లిలో చేనేతవర్గాల చైతన్యవేదిక రాష్ట్ర స్థాయి సమావేశం దేవదాసు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా దేవదాసు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం చేనేత వస్తు ఉత్పత్తులు, ముడిసరుకులపై వెంటనే జీఎస్టీని పూర్తిగా తొలగించి జీవో జీఎస్టీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈనెల 22న జీఎస్టీ 56వ కౌన్సిల్ కార్యక్రమాన్ని విరమించుకోవాలని, ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర కమిటీ కార్యదర్శి లక్ష్మి, కార్యవర్గసభ్యులు సుమలత, గీత, లావణ్య, దేవకి, అనిత, సరళ, రూపకళ, శ్రీదేవి, తులసి తదితరులు పాల్గొన్నారు.

న్యాయశాస్త్ర సాధన సమాజాభివృద్ధికి దోహదం

చిక్కడపల్లి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): న్యాయశాస్త్ర సాధన దేశాభివృద్ధి, సమాజాభివృద్ధికి దోహదపడుతుందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రవణ్‌కుమార్ అన్నారు. చిక్కడపల్లిలోని పెండేకంటి న్యాయ కళాశాలలో నిర్వహించిన విద్యార్థి ప్రతిభాపురస్కారాల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ శ్రవణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన న్యాయసాధన చేపట్టాలని తెలిపారు. లెక్స్ విషియొ 4 సంపుటిని ఆయన విడుదల చేశారు. వాసవి విద్యాసంస్థల అధ్యక్షుడు పి.రామమోహన్, కార్యదర్శి ఎం.పార్థసారథి, కోశాధికారి ఎం.ఆనంద్, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.అరవింద, వైస్ ప్రిన్సిపాల్ డా.వి. శోభారాణి, అధ్యాపకులు పురస్కారాలు అందుకున్న విద్యార్థులు, ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి



బర్కత్‌పుర సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి చెందింది. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని మహిళ(45) ఆదివారం ఫలక్‌నుమా- శివరాంపల్లి రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది. ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ మహిళను గుర్తుపట్టినవారు 8712658584కు ఫోన్ చేయాలని సూచించారు.



భోలక్‌పూర్‌లో జరిగిన మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో మాట్లాడుతున్న సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి, ఏసీపీ రమేష్ కుమార్, సీఐ రాంబాబు,


రంగానగర్‌లో మిలాద్ ఉన్ నబీ ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ

ముషీరాబాద్‌లో భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ

హాజరైన డీసీపీ శిల్పవల్లి, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ


సయ్యద్ ఫరీదుద్దీన్ యూనస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సెంట్రల్ పీస్ కమిటీ ఈస్ట్‌జోన్ అధ్యక్షుడు ఎన్ఎస్.నారాయణరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.శరత్‌శ్యామ్, సయ్యద్ ఖలీద్‌షా, సిద్దికీ, ఆజాం, అబుబాయ్ తదితరులు - బర్కత్‌పుర

ముషీరాబాద్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మహ్మద్ ప్రవక్త శాంతి దయాగుణాన్ని ప్రసాదించినట్లు ప్రతి ఒక్కరూ ఆయన బోధనలను అనుసరిస్తూ ముందుకు సాగాలని ముషీరాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. ఆదివారం మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని భోలక్‌పూర్‌లో తన్‌జీమ్ గౌసో ఖాజారజీ ఆధ్వర్యంలో భోలక్‌పూర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ భోలక్‌పూర్ నుంచి ప్రారంభం అయ్యింది. ద్విచక్ర వాహనదారులు పెద్ద ఎత్తున పాల్గొని అల్లాహో అక్బర్ అంటూ ముందుకు సాగారు. పద్మశాలి కాలనీ వద్ద ర్యాలీకి స్వాగతం పలికిన ముఠా జైసింహ, మత పెద్దలను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహ్మద్ ప్రవక్త అందించిన శాంతి సందేశాన్ని అనుసరిస్తూ శాంతియుత వాతావరణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, పార్టీ సీనియర్ నాయకుడు బింగి నవీన్, శివముదిరాజ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు మహ్మద్‌అలీ, నాయకులు హజీజ్ రిజ్వాన్, ఖాజీపాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో ఐక్యతకు మిలాద్ ఉన్ నబీ వేడుకలు దోహదం : డీసీపీ

మిలాద్ ఉన్‌నబీ వేడుకలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తున్నాయని సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లీ అన్నారు. మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి డీసీపీ శిల్పవల్లి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మతపెద్దలు వారిని సన్మానించారు. కార్యక్రమంలో చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, ముషీరాబాద్ సీఐ రాంబాబు, డీఐ నదీముస్సేన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కల్లక్ హుస్సేన్, నబీ, హజార్, నయీముద్దీన్, మక్‌సూద్, జహీర్, ఇబ్రహీం, సోహేల్, రహీంతదితరులు పాల్గొన్నారు.


అంబర్‌పేటలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ వీహెచ్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, మైనార్టీ నాయకులు

కేటీఆర్‌ను కలిసిన కార్పొరేటర్



బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ బి.వెంకటరెడ్డి, నాయకులు ఎం.ఆదిత్యగౌడ్, మాధవరావులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భవిష్యత్ రాజకీయాలపై చర్చించినట్లు కార్పొరేటర్ తెలిపారు. - రాంనగర్, ఆంధ్రజ్యోతి



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యం

శ్రమజీవులందరూ ఐక్య పోరాటం చేయాలి

నల్లకుంట, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పాలకులు 8 గంటల పనిని తుంగలో తొక్కి 10 నుంచి 14 గంటల వరకు పనిచేయాలని చట్టాలుచేస్తున్నారని టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.సూర్యం ఆరోపించారు. పనిభద్రత, సామాజిక భద్రత, కనీస వేతనం మాత్రం అమలు చేయరని కానీ వారికి అనుకూలమైన చట్టాలు గంటల్లో పూర్తిచేసుకుంటున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో శ్రమజీవులందరూ ఐక్యమై ప్రభుత్వంపై పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం విద్యానగర్‌లోని మార్క్స్‌భవన్‌లో టీయూసీఐ ఆధ్వర్యంలో ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక విజ్ఞానం పెరిగినా కార్మిక సమస్యలు మారడం లేదన్నారు. టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.హన్మేష్ మాట్లాడుతూ లక్షల కోట్ల రూపాయలు అవినీతి చేస్తూ పేదలకు మాత్రం రేషన్ బియ్యం ఇస్తూ గర్వంగా చెప్పుకుంటున్న దుర్మార్గ ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. దీనిని కార్మికులు అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ నగర అధ్యక్షురాలు ఎస్.ఎల్.పద్మ, నాయకులు ప్రవీణ్, జి.లింగంగౌడ్, ఎస్.శ్రీనివాస్, కె.ఎన్.ప్రదీప్, డి.లక్ష్మి, మహ్మద్ అఫ్జల్, టి.నారాయణ, తలారి వెంకటేష్, జి.వెంకటేష్, మోహర్, విష్ణుమూర్తి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

యువకవులు తమ రచనలతో సమాజాన్ని చైతన్యం చేయాలి

చిక్కడపల్లి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): యువకవులు తమ రచనలతో సమాజాన్ని చైతన్యం చేయాలని ప్రభుత్వ పూర్వ సలహాదారు డా.కేవీ.రమణాచారి పిలుపునిచ్చారు. చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం త్యాగరాయ గానసభలో జరిగిన యువ కవిసమ్మేళనంలో పాల్గొన్న కవులను రమణాచారి సత్కరించి మాట్లాడారు. యువకవులు తమ రచనలతో సమాజాన్ని చైతన్యం చేయడం వల్ల మానవత్వం వెల్లివిరుస్తుందన్నారు. ఈ సందర్భంగా పాలకోడేటి కృష్ణమూర్తి రచించిన యమునా విప్లవకుమారులు అనువాదగ్రంథాన్ని రమణాచారి ఆవిష్కరించారు. రచయిత ప్రతాపవెంకటసుబ్బారావు, జర్నలిస్ట్ భైస దేవదాసు, మౌనశ్రీ మల్లిక్, విశ్వైక, నిర్వాహకులు, ప్రముఖ సాహితీవేత్త చిమ్మపూడి శ్రీరామమూర్తి, రవికుమార్, అప్పాజీ శ్రీనివాస్, రఘుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి


కిషన్‌రెడ్డికి పూలబొకే అందజేస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి డా.వెంకటేశ్వర్‌రెడ్డి

రాంనగర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): దేశాభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ రాష్ట్ర నూతన కమిటీ సభ్యులందరూ కృషి చేయాలని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సూచించారు. ఇటీవల జీఎస్టీ రేట్లు తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల పేదప్రజలకు కలిగే ప్రయోజనాలను తెలియజేయాలన్నారు. బీజేపీ రాష్ట్రకార్యదర్శిగా నియమితులైన డాక్టర్ ఓ.శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన పదవులకు న్యాయంచేసేందుకు కమిటీ నేతలందరూ కృషిచేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ అధికస్థానాలు గెలిచే విధంగా పార్టీశ్రేణులు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

20న నిఫ్డ్ ఆధ్వర్యంలో ఫ్యాషన్ షో

బర్కత్‌పుర, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ (నిఫ్డ్) ఆధ్వర్యంలో ఈనెల 20న ఫ్యాషన్‌షో నిర్వహిస్తున్న ఆ సంస్థ డైరెక్టర్ కన్నెబోయిన రాముయాదవ్ తెలిపారు. ఆదివారం బర్కత్‌పురలోని నివాసంలో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఫ్యాషన్ షో పోస్టర్‌ను ఆవిష్కరించారని ఆయన తెలిపారు. ఈ ఫ్యాషన్ షోకు కిషన్‌రెడ్డిని ముఖ్యఅతిథిగా ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశం వెంకటేశ్వర్లు, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.గణేష్, నిఫ్డ్ ఛైర్మన్ గీతారాంయాదవ్, అకాడమి ఇన్‌చార్జి భవాని, నందిని తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఫొటో ప్రదర్శనకు తరలిన నేతలు

నల్లకుంట: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఫొటో ప్రదర్శనను గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రారంభించారు. నల్లకుంట మాజీకార్పొరేటర్ వనం రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ నేతలు బి.సురేష్‌యాదవ్, ఎం.శ్యామ్‌రాజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

బర్కత్‌పుర, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 12 లక్షల 75 వేల మంది విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని, ఉన్నత విద్యకు వారిని దూరం చేస్తుందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన అధికారులు నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు వేణు, మోహన్, అర్జున్, పృథ్వి, వినయ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.


పోడు భూములను నిరుపేదలకు పంపిణీ చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న రామన్న, యాదగిరి, దుర్గాభవానీ, సి.సుజాత తదితరులు

నల్లకుంట, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పోడు భూములను భూమి లేని నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి మూడెకరాల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయాలని తెలంగాణ కార్మికసమాఖ్య(టీకేఎస్) డిమాండ్ చేసింది. కేటాయించిన భూములకు నీటి వసతి కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. పేదలకు కేటాయించిన ఆ భూములకు పట్టాలు ఇచ్చి వారికే ఆ భూమి హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ కార్మిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి రామన్న, ప్రధానకార్యదర్శి బండేలా యాదగిరి మాట్లాడారు. ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడానికి నిరుద్యోగ యువత పరిశ్రమలు పెట్టుకోవడానికి ఒక్కొక్కరికి రూ.5 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని ఇల్లు లేని నిరుపేదలకు 200 గజాల ఇంటి స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి ఒక్కొక్కరికి రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని రంగాల్లో పనిచేసే అసంఘటిత కార్మికుల పిల్లలకు కేజీ టు పీజీ ఉచిత విద్య కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు ఎన్.లచ్చయ్య, సమాఖ్య మహిళా సంఘం అధ్యక్షురాలు దుర్గాభవానీ, సి.సుజాత, అధ్యక్షురాలు దుర్గాభవానీ, నాయకులు డి.సాగర్, ఎ.వెంకన్న, కె.వెంకటేష్, డి.చిన్న సోమయ్య, బండి మల్లే, ఏసుపాదం, సి.సుజాత తదితరులు పాల్గొన్నారు.


గోర్ల కిషన్‌రావు అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

బీఆర్ఎస్ నేత కిషన్‌రావు గుండెపోటుతో మృతి


గోర్ల కిషన్‌రావు(ఫైల్‌ఫోటో)

గోల్నాక, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): గోల్నాక డివిజన్ కమలానగర్‌లో నివాసం ఉంటున్న బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గోర్ల కిషన్‌రావు(68) గుండెపోటుతో మృతి చెందాడు. కిషన్‌రావుకు రెండు రోజుల క్రితం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు అతనిని ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ శనివారం రాత్రి మృతిచెందాడు. ఆయనకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. భార్య అనారోగ్యంతో కొంత కాలం క్రితం మృతి చెందింది. కిషన్‌రావు మృతి చెందారన్న సమాచారం తెలియడంతో వివిధ పార్టీల నేతలు, సన్నిహితులు, బంధువులు కమలానగర్‌లోని ఆయన నివాసానికి చేరుకుని ఆయన మృతదేహానికి నివాళ్లు అర్పించారు. ఆదివారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కమలానగర్ చేరుకుని కిషన్‌రావు మృతదేహానికి నివాళ్లు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చి పరామర్శించారు. అనంతరం అంతిమయాత్రలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంబర్‌పేట హిందూ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు జరిగాయి.

22 నుంచి శ్రీదుర్గామైసమ్మ నవరాత్రి ఉత్సవాలు

గోల్నాక, సెప్టెంబరు14 (ఆంధ్రజ్యోతి): అంగరంగ వైభవంగా దుర్గానగర్ శ్రీదుర్గామైసమ్మ దేవాలయం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తామని దేవస్థాన కమిటీ అధ్యక్షులు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆదివారం గోల్నాక డివిజన్‌లోని దుర్గానగర్‌లోగల శ్రీదుర్గామైసమ్మ దేవాలయం కమిటీ ప్రధానకార్యదర్శి ఎనుగంటి నరేందర్ అధ్యక్షతన ఈనెల 22వతేదీ నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్షాసమావేశంలో కె.దుర్గాప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. ఆలయం వద్ద ప్రతిరోజూ జరిగే హోమాలు తదితర పూజా కార్యక్రమాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ ఉపాధ్యక్షుడు జి.ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి వి.శంకర్, ప్రతినిదులు డి.రమణ, కె.గోపాల్‌రెడ్డి, బి.లక్ష్మీ, బస్తీఅధ్యక్షుడు పి.అంజయ్య, బస్తీ పెద్దలు ఎం.అంజయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

గజల్ రచనలో కవులు పట్టు సాధించాలి


పురస్కారగ్రహీతలతో అతిథులు, నిర్వాహకులు

చిక్కడపల్లి, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కవులు గజల్ రచనలో చక్కని పట్టు సాధించాలని తెలుగు యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ ప్రొ.టి.గౌరీ శంకర్ అన్నారు. కొమ్రరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కవులకు సినారె గజల్ పురస్కారాల ప్రదానసభ ఆదివారం త్యాగరాయగానసభలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌరీశంకర్ పురస్కారాలను ప్రదానం చేసి మాట్లాడుతూ గజల్‌రచన ఎంతో ప్రత్యేకమైందన్నారు. నామోజు బాలాచారి, ఆచార్య ముకుంద సుబ్రహ్మణ్యశర్మ, రఘువీరప్రతాప్, లక్ష్మిపెండ్యాల, సుబ్బాజ్యోత్స్న, ఇరువింటి శర్మ, శ్రీనివాస్, హంసగీతి, కల్యాణి, వసంత, అరుణకీర్తిపతాకరెడ్డి, నిర్వాహకులు కొమ్రరాజు జ్ఞానకుమార్, గడ్డం శ్యామల పాల్గొన్నారు.



శిల్ప ఐకాన్ అవార్డుల ప్రదానం

రాంనగర్: శిల్ప కల్చరల్ వెల్ఫేర్ ట్రస్ట్ కాపర్తి క్యాన్సల్ ఫౌండేషన్ ట్రస్టల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని నేషనల్ శిల్ప ఐకాన్ అవార్డు ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, బీజేపీ నాయకురాలు ఉప్పల శారద హాజరై అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కాపర్తి ప్రకాష్, కార్యదర్శి గంగాధర్, కార్యనిర్వాహక కార్యదర్శి పద్మప్రియ పాల్గొన్నారు.

15రోజులు విస్తృత సేవాకార్యక్రమాలు : బీజేపీ

గోల్నాక, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రధాని నరేంద్రమోదీ జన్మదినమైన సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 2వరకు పలు సేవాకార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు పూర్తిస్థాయిలో కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీ గోల్నాక డివిజన్ అధ్యక్షుడు సూదగాని శ్రీధర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు మాట్లాడుతూ 15రోజులపాటు సేవా కార్యక్రమాలతోపాటు మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ సెంట్రల్ జిల్లా కార్యాలయ కార్యదర్శి మూల రవీందర్‌గౌడ్, పార్టీ రాష్ట్రకౌన్సిల్ సభ్యులు కేసరి నర్సింగ్‌రావుయాదవ్, పార్టీనేతలు మూల స్వప్నప్రియ, ఆర్ఎల్‌వీ. రమేష్, బి.ఈశ్వర్‌రావు, సావిత్రి, కె.కృష్ణ, కట్టెల సతీష్, ఎస్.రాజేష్, రాము, సునీల్,జంగయ్య, రమేష్, గోపాల్, అరుణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 2 వరకు సేవా పక్వడ్

రాంనగర్: అడిక్‌మెట్ డివిజన్ బీజేపీ విస్తృతస్థాయి సమావేశం డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ అధ్యక్షతన ఆదివారం లలితానగర్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకుడు బి.రాంరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈనెల 15 నుంచి అక్టోబరు 2 వరకు పార్టీ అధిష్ఠానం పిలుపుమేరకు సేవా పక్వడ్ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆర్.శేషసాయి, నరేష్, వంశీ, కౌండిన్యప్రసాద్, సుబ్రహ్మణ్యంబాబు, కిషోర్, జగదీష్, పవన్, నర్సింగ్‌రావు, శైలజ, శ్యామ్, కుమారి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పండుగలు ఘనంగా నిర్వహించుకోవాలి: వీసీకేపీ

రాంగనగర్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలతో పండుగలను ఘనంగా నిర్వహించుకోవాలని రాజకీయ విశ్లేషకుడు, వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఉత్తరాది సంస్కృతిని తెలంగాణకు అంటగట్టే ప్రయత్నాలు జోరుగా కొనసాగుతున్నాయని, వాటిని వ్యతిరేకించాలన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానికుల వ్యాపారాలు కాపాడేందుకు ప్రత్యేక కమిషన్ వేయాలని కోరారు. కొత్తగా ఏర్పాటు చేసే పరిశ్రమల్లో స్థానికులకు 80శాతం ఉద్యోగాలు కల్పించాలన్నారు. ప్రముఖ రచయిత సుంకిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఉత్తరాదిపెత్తనంలో తెలంగాణ సంస్కృతి కనుమరుగయ్యే అవకాశముందని ఆందోళన వ్యక్తంచేశారు. సమావేశంలో వివిధ సంఘాల నేతలు పిడమర్తి రవి, దేవకీదేవి, రాఘవాచారి, సంగిశెట్టి శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. వేణు, రాము, తిరుపతి, సుధాకర్ పాల్గొన్నారు.